224) కేదారగౌళ

ప॥ తనలో నుండినహరి దా గొలువ డీదేహి । యెనలేక శరణంటే నితడే రక్షించును ॥

చ॥ కోరి ముదిమిమానుపుకొనేయాస మందులంటా । వూరకే చేదులుదిన నొడబడును ।
ఆరూఢి మంత్రసిద్ధుడయ్యేననేయాసలను । ఘోరపుబాట్లకు గక్కన నొడబడును ॥

****************************************************************************************************



****************************************************************************************************

చ॥ యిట్టె యక్షిణి బంపు సేయించుకొనేయాసలను । వొట్టి జీవహింసలకు నొడబడును ।
దిట్టతనమున దా నదృశ్యము సాధించేయాస । జట్టిగ భూతాల బూజించగ నొడబడును ॥

చ॥ చాపలపుసిరులకై శక్తిగొలిచేయాసను । వోపి నిందలకునెల్లా నొడబడును ।
యేపున శ్రీవేంకటేశు డేలి చేపట్టినదాకా । ఆపరానియాస నెందుకైనా నొడబడును ॥